# ప్రజలకు అందుబాటులో ఉండాలి

- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- మండల సర్వసభ్య సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



పెద్దకొడప్‌గల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



పెద్దకొడప్‌గల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలో పనిచేసే ఉద్యోగులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి, అందుబాటులో ఉండాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిసారి మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రాగా ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ఆయనను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మండలంలోని పలు శాఖల్లో పనిచేసే ఉద్యోగుల పనితీరు సరిగ్గా లేదని అటువంటి వారందరూ తమ ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. ఇప్పటిదాకా ఉద్యోగులు ఎలా ఉన్నా తనకు సంబంధం లేదని ఇప్పటి నుంచి మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల నివేదికలు విన్న తర్వాత ఆయా శాఖల పనితీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మండలంలో విద్యాశాఖ పనితీరు బాగా లేదని ఇన్‌చార్జి ఎంఈవో దేవిసింగ్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని మారుమూల గ్రామాలు, తండాల్లో పనిచేసే టీచర్ల పనితీరు ఏమాత్రం బాగాలేదని, పాఠశాలలను పర్యవేక్షించి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ఇన్‌చార్జి ఎంఈవోపై ఆగ్రహించారు.

**అన్ని విభాగాల్లోనూ లోపాలే..**

దీంతో పాటుగానే మిషన్ భగీరథ నీరు గ్రామాలకు సక్రమంగా అందడం లేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకరావడంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తమ పనితీరు మార్చుకోవాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కూడా రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలిపారు. కాస్లాబాద్ గ్రామ చెరువు కట్ట మరమ్మతులు నమ మత్రంగా చేసి రూ. 9.5 లక్షలు బిల్లులు పెట్టారని, అలాగే చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయని సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకురాగా నీటిపారుదల శాఖ అధికారిపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. మండల కేంద్రం నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బస్సు లేదని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కామారెడ్డి డీఎంతో మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరత్, ఎంపీడీవో రాణి, ఎంపీవో సూర్యకాంత్, జెడ్పీటీసీ చంద్రభాగ, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**పాఠశాల ఆకస్మిక తనిఖీ**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆకస్మిక తనిఖీలు చేశారు.

ఈ సందర్భంగా పాఠశాలల్లోని సమస్యలను, మౌలిక సదుపాయా లను హెచ్‌ఎం కమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, మోహన్, సంజీవ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో వైద్య శిబిరాలు అభినందనీయం

**ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి**



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

మాచారెడ్డి : మారుమూల పల్లెల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం పాల్వంచ మండలం ఆరేపల్లిలో డాక్టర్ రాంచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు ఉచితంగా పరీక్షలు చేసి మందులు చేయడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు బాల్‌రాజు, నర్సింహచారి, సురేష్ ఉన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ రమేశ్ చంద్ర

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి రమేశ్ చంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఐఎస్‌ఆర్‌డీ(ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ చట్టాలు, బాలల హక్కులు, విద్యాహక్కు చట్టాలు, గృహహింస నిరోధక చట్టాలలను, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సై సాగర్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలను నమ్మరాదని సూచించారు. బాలికలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. బాలికల రక్షణ కోసం సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1,930, చైల్డ్‌లైన్ 1,098, మహిళా హెల్ప్‌లైన్ 181 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమ అధికారి రమేశ్ బాబు, ఎంఈవో యోసెఫ్, ఏఎస్సై సాగర్, ప్రిన్సిపాల్ భానుమతి, ఐఎస్‌ఆర్‌డీ సంస్థ ప్రతినిధులు రాజేందర్ రావు, మహేశ్, ఏపీఎం రాజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రావు, విఠల్‌రావు, రవళి, రమాకాంత్, సంజీవ్ సాయి, శ్రద్ధ, సంతోష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా జేసీబీల పార్కింగ్



రోడ్డుకు ఆనుకుని పార్కింగ్ చేసిన జేసీబీలు

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని సిరిసిల్లా రోడ్‌లో జేసీబీలను యజమానులు ప్రమాదకరంగా పార్కింగ్ చేశారు. రోడ్డు ఆనుకుని జేసీబీలను ఉంచడంతో పలువురు కార్లు, బైకర్లు వాటి పక్కనుంచే వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ జేసీబీ డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో కూడా వీటిని అలాగే పార్కింగ్‌లో ఉండటంతో చీకట్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

### పద్మశాలి సంఘం భవనంలో యజ్ఞం



ఎల్లారెడ్డి : పట్టణంలోని పద్మశాలి భవనంలో శనివారం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దశరథం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



చికిత్స చేస్తున్న వైద్యులు

మద్నూర్(జుక్కల్) : రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ సమన్వయంతో మండలంలోని మేనూర్‌లోని ఉన్నత పాఠశాలలో శనివారం ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ రాజన్న, సర్పంచ్ విఠల్‌గురుజీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ విక్రమ్ కుమార్, జిల్లా ఆరోగ్య సమన్వయ కర్త దస్తీరాం, కరస్పాండెంట్ నరసింహ, విజయ్, రాజాప్రసాద్, ఉమాకాంత్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరై నిర్వాహకులను అభినందించారు.

## బీసీ బాలుర గురుకులం సందర్శన



బీర్కూర్ బీసీ గురుకుల పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో, కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాలను శనివారం ఎంపీడీవో భానుప్రకాష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. గురుకుల పాఠశాలలో వంట గది లేక వరండలోనే వంట చేయడంతో తరగతి గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు పేర్కొన్నారు. డ్రెయినేజీ లేకపోవడంతో మురికినీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుందని విద్యార్థులు ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్,రాములు అన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్‌నగర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సవాయిసింగ్, లోక్యానాయక్, మల్లయ్య, ఆకాష్, తోట రాజు, రాజారాం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డికి సన్మానం



భిక్కనూరు : అయోధ్య బాలరాముని ప్రతిష్ఠ సందర్భంగా భిక్కనూరు మండల కేంద్రంలో చేపట్టిన అన్నదానానికి ఆరు క్వింటాళ్ల బియ్యం అందజేసిన సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డిని శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ భిక్కనూరు కమిటీ సభ్యులు సందుగారి రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, సాయిచరణ్ రెడ్డి, సామవల భగీరథ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైజ్ఞానిక మహాసభలను సక్సెస్ చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు

బాన్సువాడ : వచ్చే నెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే విద్య, వైజ్ఞానిక మహాసభలను సక్సెస్ చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించి వాల్‌పోస్టర్లను శనివారం బాన్సువాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. విద్యారంగ పురోగతి శాస్త్రీయ విద్యావిధానం కోసం కామన్ స్కూల్ సిస్టం, శాస్త్రీయ వేతన వ్యవస్థ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వచ్చేనెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో రాష్ట్రస్థాయి ద్వితీయ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు విఠల్, కరేల శ్రీనివాస్, సాయిలు, మచ్చేందర్, శ్రీకాంత్, సంతోషి, డోన్లోభా, చంద్రశేఖర్ తదితరులున్నారు.

### మంత్రి సీతక్కను కలిసిన నాయకులు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలానికి చెందిన మైనారిటీ నాయకులు, పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం మంత్రి సీతక్కను కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు ఎదుర్కొన్న సమస్యలు వివరించినట్లు తెలిపారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో స్పెషల్ ఆఫీసర్లకు తమనే కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్, మైనార్టీ నాయకుడు ఫతియోద్దిన్, గిరిజన నాయకుడు ప్రకాష్, తదితరులు ఉన్నారు.

### 29న బీఆర్ఎస్ సమావేశం

నిజాంసాగర్(జుక్కల్): ఈనెల 29న పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం పిట్లంలో ఏర్పాటు చేసిన జుక్కల్ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశానికి ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు.

### టీపీఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు



నిజాంసాగర్(జుక్కల్):మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ పంచాయతీ రాజ్ సెక్రటరీ ఫెడరేషన్ సభ్యత్వం పొందారు.పంచాయతీ కార్యదర్శుల అన్నిరకాల సమస్యలను తీర్చడంలో టీపీఎస్‌ఎఫ్ ముందుంటుందని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు దర్జి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ రవి రాథోడ్, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి,శిరీష, సుధారాణి, సునిత, ఫరీద, సంతోష్ తదితరులున్నారు.

### ప్రభుత్వ కళాశాలల్లో చేరాలి



దోమకొండ : విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని దోమకొండ ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సంతోష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఉచిత పుస్తకాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, స్కాలర్‌షిప్ ఉందన్నారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వసంత్, శ్రీనివాస్, చిన్న గంగాధర్, రాజు, పాఠశాల పిడి దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### పాఠశాలలో చెట్ల తొలగింపు



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా నాటిన చెట్లను సిబ్బంది తొలగించారు. గతంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటగా అవి పెరిగి చెట్లయ్యాయి. కాని వాటి మధ్యలో ఇనుపస్తంభం ఉందన్న కారణంతో స్తంభంతో పాటు చెట్లను శనివారం తొలగించారు.

### కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



గాంధారి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గడ్డం గంగారాంను శనివారం శాలువాలు, పూలమాలలతో సన్మానించినట్లు సిబ్బంది తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా గంగారాం ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఠాగూర్ కళాశాలలో విద్యార్థుల హంగామా

బాన్సువాడ : విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దానికనుగుణంగా చదవాలని ఠాగూర్ కళాశాల డైరెక్టర్ మైశయ్య అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విఠల్, మహేష్ గౌడ్, బాల్‌రాజ్, అశోక్‌కుమార్, సాయిలు, జరియా, శివరాజులు, శ్రీకాంత్ ఉన్నారు.




### దాతకు సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. లక్షా25వేల విలువైన ట్రాక్ సూట్‌లను గాంధారి మండలానికి చెందిన యశోద–శివాజీ రావు బహుకరించినట్లు పాఠశాల హెచ్‌ఎం రామస్వామి తెలిపారు. అలాగే కృష్ణాజివాడికి చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ సీహెచ్ రాజయ్య రూ. 15వేల విలువైన సౌండ్‌సిస్టంను ప్రదానం చేశారన్నారు. మరో నలుగురు కూడా కొంత నగదును విరాళంగా ఇచ్చారన్నారు. సర్పంచ్ భూషణం, ఎంపీటీసీ శాంతాబాయి, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ బాలకిషన్ తదితరులున్నారు.

## క్లుప్తంగా

### ఉపాధి పనుల పరిశీలన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని ధర్మారెడ్డి శివారులో చేపట్టిన ఉపాధి పనులను శనివారం ఎంపీడీవో రఘు పరిశీలించారు. ఉపాధిహామీ పథకం కింద పంటకాలువల్లో కూలీలు చేపట్టిన పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. హాజరు, మస్టర్లను తనిఖీ చేశారు. దీంతోపాటు పనులకు హాజరయ్యే కూలీల సంఖ్యను మరింత పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

### జిల్లా క్రిస్టియన్ జేఏసీ ఎన్నిక



బిచ్కుంద(జుక్కల్) : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా క్రిస్టియన్ జేఏసీ కన్వీనర్‌గా పాస్టర్ షైలేష్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకుడు రవికుమార్ తెలిపారు. శనివారం బిచ్కుందలో మెర్సి గోస్పెల్ చర్చ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు క్రిస్టియన్ల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ రాష్ట్ర కో చైర్మన్ సారయ్య, రత్నరాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

### ముత్యంపేట గౌడ సంఘం అధ్యక్షుడిగా శిరీష్‌గౌడ్



దోమకొండ : మండలంలోని ముత్యంపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ముత్తగారి శిరీష్‌గౌడ్ ఎన్నికయ్యారు. గౌడ సంఘం నూతన సమావేశం నిర్వహించగా ఆయనను సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలను సక్సెస్ చేస్తామని శిరీష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు సురేశ్‌గౌడ్, అనిల్‌గౌడ్, బాల్‌నర్సాగౌడ్, హరీష్‌గౌడ్, నరేష్‌గౌడ్, నర్సాగౌడ్, నటరాజ్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులున్నారు.

### ఉత్తమ అధికారులకు సన్మానం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ అధికారులుగా ఎంపికైన ముగ్గురిని నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి పలువురు నాయకులతో కలిసి సన్మానించారు. నాగిరెడ్డిపేట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌తో పాటు మండలంలోని ధర్మారెడ్డి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఐకేపీ సీసీ నారాయణ ఉత్తమ అధికారులుగా ఎంపికై కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆ ముగ్గురు అధికారులను, జెడ్పీటీసీతో పాటు ఎంపీడీవో రఘు ఇతర అధికారులు, నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిద్ధయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ వంశీగౌడ్, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రాంరెడ్డి, నాయకులు ధనుంజయ్, బాబురావు పాల్గొన్నారు.

### షబ్బీర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రభుత్వ సలహాదారుడు, షబ్బీర్‌అలీని తాడ్వాయి మండలంలోని చిట్యాలకు చెందిన మాజీ ఎంపీపీ మధుసూదన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారుడుగా కేటాయించిన సందర్భంగా ఆయనను అభినందించారు.

### ఉప్పర్‌పల్లి నాయకులు..



బీబీపేట : రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వ్యవహారాల సలహాదారుడిగా నియమితులైన షబ్బీర్ అలీని శనివారం ఉప్పర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనను కలిసిన వారిలో శ్రీనివాస్, పుట్ట మల్లేష్, ప్రవీన్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**



కామారెడ్డి అర్బన్ : ప్రభుత్వ లెక్చరర్ల అసోసియేషన్ కామారెడ్డి జిల్లా శాఖ క్యాలెండర్‌ను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీలం నర్సింలు, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు జయంత్, కోశాధికారి మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ..**



బాన్సువాడ : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2024 డైరీని శనివారం బాన్సువాడలో డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్, మహిళ అధ్యక్షులు మయూరి, సంఘం బాధ్యులు నీరడి ఆనంద్, శంకర్, అనంతరాజు, మనెమ్మ తదితరులు ఉన్నారు.

**జీపీ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్తులు**

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డి మండలంలోని సోమార్‌పేట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు శనివారం సన్మానించారు. జీపీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో సర్పంచ్ ఇందిరా, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

**ఉర్దూ భాషతోనూ ఉపాధి**

బాన్సువాడ రూరల్ : ఉర్దూ భాషతోనూ చక్కటి ఉపాధి అవకాశాలున్నాయని తెయూలోని చెందిన ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖవి అన్నారు. శనివారం మండలంలోని శ్రీరామ్ నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉర్దూ ఉపన్యాస కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉర్దూభాషను అభ్యసించి జ్ఞానాన్ని పొందాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ గంగాధర్, ఉర్దూ అధ్యాపకులు షాజియాబేగం, సాజిదాబేగం, లాయఖ్, సనా పాల్గొన్నారు.

**ప్రమాద బాధితులకు ఆర్థికసాయం**



కామారెడ్డి రూరల్ : మండలంలోని గర్గుల్‌లో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో బోదాస్ సాయవ్వకు చెందిన ఇల్లు కాలిపోగా సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ నిత్యావసర వస్తువులు, ఆర్థికసాయం అందజేశారు. కిరాణం, నిత్యావసర వస్తువులు, 50 కిలోల బియ్యం, రూ. 3 వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్ విపరీ, యేసు స్వామి, ప్రవీణ్, నిస్సి, ప్రభాకర్, నర్సింలు తదితరులున్నారు.